

అల్ఫోర్స్ పాఠశాలలో దీపావళి వేడుకల్లో పాల్గొన్న నరేందర్ రెడ్డి, చిన్నారులు



సిద్ధార్థ పాఠశాలలో కాకరవత్తులు కాల్చుతున్న చిన్నారులు

# విద్యాలయాల్లో ముందస్తు దీపావళి వేడుకలు

- ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 9: జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో గురువారం ముందస్తు దీపావళి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా, కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో సాంప్రదాయబద్ధంగా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా వేడుకలు సాగాయి. ఈ వేడుకలను విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరి ఇంట్లో వెలుగులు నిండాయని, కాంతులు వెదజల్లాలని ఆకాంక్షించారు. ఈ దీపావళిని పర్యావరణ హితంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సిద్ధార్థ పాఠశాలలో..**

నగరంలోని మంకమ్మతోట, భగత్‌నగర్, విద్యానగర్‌లోని సిద్ధార్థ విద్యాసంస్థల్లో దీపావళి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగుల పంపిణీ


విద్యానగర్, నవంబర్ 9: లయన్స్‌క్లబ్ ఆఫ్ కరీంనగర్ మానేరు వైస్ ప్రెసిడెంట్ మెతుకుల సంతోష్‌రెడ్డి కూతురు సహస్ర, మానేరు సభ్యుడు గోలి వంశీధర్‌రెడ్డి కూతురు శ్రేయా రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం కరీంనగర్‌లోని అంధుల పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులతో పాటు టీషర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గుండ రాజశేఖర్, సభ్యులు వరాల జగన్, పడమటింటి రమేశ్, చీకోటి వెంకటరమణ, ఉపాధ్యాయుడు రమేశ్ పాల్గొన్నారు.

## 'బీఆర్ఎస్ తరపున ప్రచారం చేస్తాం'

తెలంగాణ చౌక్, నవంబర్ 9: జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థుల తరపున ఇంటింటా ప్రచారం చేస్తామని బిల్డింగ్ ఆల్ మేస్త్రీ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగ కొమురయ్య యాదవ్ పేర్కొన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఉంటామన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైశ్య సేవా కేంద్రం కార్గవర్గానికి సత్కారం

కమాన్‌చౌరస్తా, నవంబర్ 9: జిల్లా కేంద్రంలోని విజయ గణపతి సాయిబాబా ఆలయంలో గురువారం కరీంనగర్ వైశ్య భవన్ (వాసవి సేవా కేంద్రం) నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిదుర సురేశ్, ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్, కోశాధికారి ముస్త్యాల రమేశ్, పాలకవర్గ సభ్యులు, 20 మంది డైరెక్టర్లను పట్టణ ఆర్య వైశ్య మహాసభ నూతన అధ్యక్షుడు నగునూరి రాజేందర్, విజయ గణపతి సాయిబాబా ఆలయ చైర్మన్ ప్రకాశ్ పటేల్, అన్నదాన కమిటీ చైర్మన్ చిట్టి మల్ల కొండయ్య, సభ్యులు నలుమాచు చంద్రశేఖర్, రామిడి శ్రీధర్, ముప్ప సత్యం, విశ్వనాథుల శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకుడు శర్మ, అర్చకులు గంగన్న, మూర్తి శాలువాలతో సన్మానించారు. అనంతరం, సాయిబాబా అన్నదాన ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా వైశ్య సేవా కేంద్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, డైరెక్టర్ల సహకారంతో వైశ్య భవన్‌ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి, పేద వైశ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సిరిపురం సురేందర్, బొల్లం శ్రీనివాస్, సుభాష్, పోకల లక్ష్మీనారాయణ, కొమురవెల్లి వెంకటేశం, పల్లెర్ల వేణుమాధవ్, కృష్ణ కిశోర్, నార్ల శ్రీనివాస్, ఎల్లగిరి రవి, మాడూరి మల్లేశం, మునీందర్, నలుమాచు చంద్రశేఖర్, రామిడి శ్రీధర్, ఆలయ సిబ్బంది గుడికాడి శ్రీనివాస్, అంజన్న పాల్గొన్నారు.



ప్రతినిధులను సత్కరిస్తున్న కమిటీ బాధ్యులు

# వైద్యులు సమయపాలన పాటించాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో లలితాదేవి

- డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి

విద్యానగర్, నవంబర్ 9: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్లు, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యులు సమయపాలన పాటిస్తూ, అన్ని రిజిష్టర్లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ లలితాదేవి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో లలితాదేవి మాట్లాడుతూ, ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికీ అభా కార్డు అందజేయాలని, ఈసంజీవని కాల్స్ చేయాలని సూచించారు. సబ్‌సెంటర్లలో ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహించాలని, ఎన్‌సీడీ శిబిరం ఏర్పాటు చేసి, హైరిస్క్ కేసులను గుర్తించి హెల్త్ వెల్‌నెస్ కేంద్రానికి సిఫారసు చేయాలని ఆదేశించారు. సబ్ సెంటర్లలో గర్భిణులను గుర్తించి, వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ కాన్పులు జరిగేలా చూడాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు అందరికీ వేసేలా చూడాలన్నారు. దగ్గు, స్వల్ప జ్వరం, చాతినొప్పి గల వారిని గుర్తించి శాంపిల్స్ సేకరించాలన్నారు. వాటిని క్షయ వ్యాధి నిర్ధారణ కోసం పంపించాలన్నారు. కార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత, డీటీసీవో డాక్టర్ రవీందర్‌రెడ్డి, డీఐవో డా.నజీరా అతహరి, డా.చందు, డా.సనాజవేరియా, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలి



పారిశుధ్య కార్మికులతో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

కార్పొరేషన్, నవంబర్ 9: అర్హులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని నగర కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ కోరారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం 10, 11, 12, 33, 51వ డివిజన్ల పరిధిలో ఓటు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో పారిశుధ్య కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి కార్మికుడు ఓటు వినియోగించుకోవాలని సూచించారు. మీరు ఓటు వేయడంతో పాటుగా చుట్టు పక్కల వారిని కూడా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వేసే విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ నరేశ్, నోడల్ అధికారి రవీందర్, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

తెలంగాణచౌక్, నవంబర్ 9: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షుడు ఈశక్ పేర్కొన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమిటీ సమావేశంలో ఈశక్ మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, అభిలాష్, సాయికిరణ్, అజయ్ పాల్గొన్నారు.

## 30న వేతనంతో కూడిన సెలవు

కలెక్టరేట్, నవంబర్ 9: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు వేతనంతో కూడిన సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవును ప్రకటిస్తూ గురువారం ఉత్తర్వులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఓటర్లు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకుని, వందశాతం ఓటింగ్ జరిగేందుకు సహకరించాలని కోరారు.

## గంగుల కమలాకర్‌కు మద్దతుగా ప్రచారం



ప్రచారం చేస్తున్న జీకే యూత్ గౌరవాధ్యక్షుడు గంగుల ప్రదీప్, నాయకులు

కరీంనగర్ రూరల్, నవంబర్ 9: మండలంలోని చామనపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా జీకే యూత్ గౌరవాధ్యక్షుడు గంగుల ప్రదీప్ ఆధ్వర్యంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, సర్పంచ్ బోగొండ లక్ష్మి, ఐలయ్య, నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, మంత్రి గంగుల కమలాకర్ గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి, గంగుల కమలాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు సభ్యులు తాళ్లపల్లి ఎల్లాగౌడ్, తిప్పర్తి అజయ్, నాయకులు సాయికృష్ణ యాదవ్, గంగరాజు, బీమారం సత్యం, గందె వంశీ, గుండెటి మధుకర్, చౌతు, గణేశ్, నరేశ్, శేఖర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొత్తపల్లి, నవంబర్ 9: సిద్దిపేటలో ఈనెల 10వ తేదీ నుంచి జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని ఎలగందుల మోడల్ స్కూల్ విద్యార్థులు అభిరామ్, ఎం మాధవి ఎంపికైనట్లు పీడీ ఎర్రం హరీశ్ పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపాల్ సరిత, ఎస్ఎంసీ చైర్మన్ సుధాకర్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## రెసోనెన్స్ విద్యార్థులకు అభినందన

కొత్తపల్లి, నవంబర్ 9 : జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉషు పోటీల్లో రెసోనెన్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు శ్రీవర్షిత రెడ్డి, టీ హాసిని, నయనిత, అజితేస్, తవాబ్, ఋషిల్, బిలాల్ హుస్సేన్‌ను కళాశాల చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ సుదర్శన్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ గురువారం అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ అంజిరెడ్డి